జోరుగా మట్టి దందా

- నార్సింగి కేంద్రంగా మొరం
- పట్టించుకోని అధికారులు

రామాయంపేట(మెదక్): అధికారుల అండదండలతో అక్రమార్కులు జోరుగా పేట్రేగిపోతున్నారు. నార్సింగి మండల కేంద్రంలో మొరం తవ్వకాలకు అంతులేకుండా పోయింది. సెలవు రోజులు, ఆదివారం వచ్చిందంటే చాలు కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో పెద్ద ఎత్తున మొరం తవ్వకాలు కొనసాగుతున్నాయి. నార్సింగి మండల కేంద్రంలో



కుంటలో తేలిన గుంతలు



నార్సింగిలో ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్న మొరం

డబుల్ బెడ్రూం ఇళ్లు, పోలీస్‌స్టేషన్, ఇతర భవనాలు నిర్మించడానికి కేటాయించిన మొరం కుంటలో ఆదివారం పెద్ద ఎత్తున మొరం తవ్వకాలు కొనసాగాయి. ఆ ప్రాంతంలో ఉన్న రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా.. ఖాతరు చేయకుండా మొరం తవ్వకాలు చేశారు. కాగా కొంత కాలంగా యథేచ్ఛగా మొరం తవ్వకాలు జరుగుతున్నా.. సంబంధిత శాఖ అధికారులు ఎంతమాత్రం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కుంటలో పెద్ద ఎత్తున పడ్డ గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ విషయమై తహసీల్దార్ కరీంను సంప్రదించగా, ఎట్టి పరిస్థితుల్లో మొరం తవ్వకాలను అనుమతించమన్నారు. ఈ విషయమై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు కుంట వద్దకు వెళ్లే సరికి మొరం తవ్వుతున్న జేసీబీ, ట్రాక్టర్ వెళ్లిపోయాయి.

డబుల్ బెడ్రూం పత్రాల పంపిణీ

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామ గ్రామంలో ఆదివారం ఎంపీపీ సిద్ధిరాములు నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ల పత్రాలను అందజేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతి 40 డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించారు. అనంతరం 40 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, సర్పంచ్ ప్రీతి, ఎంపీటీసీలు సురేశ్, బాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ గెల్లు రాజం, బీఆర్‌ఎస్ నాయకులు స్వామి, నాగరాజు, నర్సింలు,



పత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సిద్ధిరాములు

తిర్మలయ్య, వై వెంకటేశం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాల పేరుతో మోసగిస్తున్న ప్రభుత్వం



జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

రామాయంపేట(మెదక్): సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసగిస్తుందని బీజేపీ నాయకులు ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి ఆరోపించారు. రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, పార్టీ రామాయంపేట, నిజాంపేట మండలాల అధ్యక్షులు దయానంద రెడ్డి, శేఖర్, ప్రధాన కార్యదర్శి దిలీప్‌కుమార్, పట్టణాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు రాజు, శ్రీనివాస్, కార్తీక్, రాయిలాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏగొండ, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



నర్సాపూర్‌లో పీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి చౌరస్తాలో స్థానిక బీజేపీ నాయకులు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ మాట్లాడుతూ.. పసుపు బోర్డు ఏర్పాటు చేసి బిల్లు అమోదించిన పీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బుచ్చేష్‌యాదవ్, యాదగిరి, ఆంజనేయులుగౌడ్, సతీష్‌యాదవ్, ప్రేంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న గ్రామస్తులు

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా సీసీ రోడ్డు వెడల్పుకు గ్రామస్తులు పూర్తి సహకారం అందిస్తున్నారు. ఈ మేరకు నస్కల్ గ్రామం మధ్యలో నుంచి సీసీరోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 2 కోట్ల 17 లక్షలు మంజూరు కాగా రోడ్డుకి ఇరువైపులా ఆనుకొని ఉన్న ఇళ్లను ఎవరికి వారుగా ఇళ్లను తొలగించే పనిలో ఉన్నారు. గ్రామస్తులు సొంతగా ఎవరికి వారుగా ముందుకు వచ్చి రోడ్డు కొరకు తమ ఇళ్లను తొలగించుకుంటున్నారు. గ్రామానికి సంబంధించిన పాగాల ఎల్లం యాదవ్, రుద్రారం రవిగౌడ్, తమకు తాముగా స్వచ్ఛందంగా తమ ఇళ్లను వాళ్లే తొలగించుకుంటున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండీ హబీబ్, పాగాల స్వామియాదవ్, పంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం రెవెన్యూ సాధన కోసం చిల్వెర ఐబీ చౌరస్తాలో రెవెన్యూ సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరహార దీక్షలు ఆదివారం 44 రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో జేఏసీ నాయకుడు బ్రహ్మం, చిల్వెర గ్రామానికి చెందిన కిష్టారెడ్డి, రఘుగౌడ్, కెశిరెడ్డి, రాంచెందర్, లక్ష్మణ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు



విరాళాలు సేకరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గ్రామస్తుల భాగస్వామ్యంతో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం గ్రామంలో హుండీ ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు.

అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



చాముండేశ్వరీ ఆలయంలో అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారితో పాటు, గర్భగుడికి ఎదురుగా ఉన్న బ్రహ్మి, కాళి, వైష్ణవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరి ఆలయంలో అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. అనంతరం వారు మొక్కులు తీర్చుకున్నారు.

యువకులకు సన్మానం



యువకులను సన్మానిస్తున్న సర్పంచ్

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని బిక్యా తండాకు చెందిన ఇద్దరు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడంతో తండా వాసులు ఆదివారం సన్మానించారు. తండాకు చెందిన మోహన్, పరమేశ్‌లు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడంతో తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ కిషన్ అన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): అన్ని వర్గాల సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్నామని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలువురికి జెడ్పీ నిధుల పత్రాలను అందజేశారు. మండల కేంద్రంలో క్రిస్టియన్ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రూ. 5 లక్షలు, రామాయపల్లిలో నిర్మిస్తున్న గౌడసంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షల మంజూరు పత్రాలను ఆయా సంఘాల ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్ గౌడ్, మహేందర్, ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్, జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు



ప్రొసీడింగ్‌లను అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

రేణుకుమార్, రామాయపల్లి గౌడ సంఘం అధ్యక్షులు పాండుగౌడ్, నాయకులు లక్ష్మణ్, శైలేంద్ర తదితరులున్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో అనేక లాభాలు



పోటీలను తిలకిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

నర్సాపూర్: మార్షల్ ఆర్ట్స్‌తో ఆరోగ్యంగా ఉండడంతో పాటు స్వీయ రక్షణ అవకాశం ఉంటుందని వుషు మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్ చెప్పారు. ఆదివారం జెడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో జిల్లా స్థాయి వుషు మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించి, క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వుషు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని కోచ్ పూర్ణచందర్ తెలిపారు. కాగా అండర్ 17 విభాగంలో పది మంది బాలికలు, బాలురను, అండర్ 19 విభాగంలో పది మంది బాలికలను, పది మంది బాలురను ఎంపిక చేశామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్, పీఈటీలు పూర్ణచందర్, విజేత, సతీశ్, సాయికృష్ణ, పోచయ్య, వినోద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను ఆదరించండి

రామాయంపేట(మెదక్): ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండలంలోని నర్సంపల్లి, పెద్ద తండా, వల్లూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దుబ్బాక ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతకుముందు ఆయన నర్సంపల్లిలో పంచాయతీ భవన నిర్మాణ పనులు, మురికి కాల్వ నిర్మాణంతో పాటు మూడు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. పెద్ద తండాలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, కమ్యూనిటీ హాల్, స్కూల్ వద్ద కిచెన్ షెడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. భీంరావుపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, గ్రామ పంచాయతీ భవనం, మున్నూరు కాపు సంఘం, బీసీ సంఘాలు, వల్లూరులో మూడు కమ్యూనిటీ



పెద్ద తండాలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ, తదితరులు

భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, కార్యక్రమంలో సర్పంచ్‌లు చత్రియా నాయక్, మహేశ్వరి, సహకార సంఘం డైరెక్టర్ బిక్యానాయక్, మాజీ ఎంపీటీసీ సత్యం, నాయకులు బోయిని భూషణం, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుడు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

పాతది శిథిలం.. కొత్తది అలంకారం



శిథిలావస్థలో మండల పరిషత్ భవనం



ప్రారంభానికి నోచుకోని నూతన భవనం

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో కొల్చారంలో 25 ఏళ్ల క్రితం నిర్మించిన మండల పరిషత్ భవనం పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. దీంతో 2013లో పాత భవనం పక్కనే రూ.80 లక్షలతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. నిధులు సరిపోకపోవడంతో అసంపూర్తి దశలోనే పనులు నిలిచిపోయాయి. దీంతో భవనాన్ని పూర్తి స్థాయిలో నిర్మించి, అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ ఏడాది మొదట్లో అదనంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేశారు. కాగా పనులు పూర్తి చేసి, రంగులు కూడా వేశారు. ఇది గడిచి నాలుగు నెలలు అవుతున్న భవనాన్ని మాత్రం అందుబాటులోకి తీసుకురావడం లేదు. దీంతో నూతన భవనం అలంకారప్రాయంగా దర్శనమిస్తుంది.

డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీలో అవకతవకలు

బీజేపీ అధికార ప్రతినిధి నందారెడ్డి



నందిగామలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ అడ్డుకుంటున్న బీజేపీ నాయకులు

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామ గ్రామంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు అందించడంలో అవకతవతలు జరిగాయని బీజేపీ అధికార ప్రతినిధి నందారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి రాజశేఖర్, నందు జనార్దన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. మండలంలో మూడు గ్రామాల్లో డబుల్ బెడ్రూం నిర్మించారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం రాజకీయంగా వారికి పార్టీకి చెందిన వారికి అర్హులుగా గుర్తించి డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ అవకతవకలు జరుగుతాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజలకు పారదర్శకంగా స్కీమ్ అందించడం లేదని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, దయానంద రెడ్డి, తీగల శ్రీనివాస్‌గౌడ్, నవత్ రాజేందర్, ఆకుల రమేశ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియపరచడం ఏమనగా నాయొక్క క్లయింట్:- శ్రీ కీసరి ప్రకాశ్ S/o కీసరి స్వామి గౌడ్ గ్రామము వెంకటాపూర్ (R) రామాయంపేట మండల్ మెదక్ జిల్లా గారు బ్యాంక్/ఫైనాన్స్‌కు రుణనిమిత్తం నిమిత్తం సంప్రదించి తనకు దాన దస్తావేజు నెంబర్ 2374/2023, SRO రామాయంపేట్ ద్వారా ఆస్తి యొక్క ఇంటి నెంబర్ 5-69 స్థల విస్తీర్ణం 244 చదరపు గజములు. దాని యొక్క హద్దులు తూర్పున కుర్మ బీరప్పగారి ఖాళీ స్థలము, పడమర సుతారి ఎల్లయ్య గారి ఖాళీ స్థలము, ఉత్తరము తాజే జానీగారి ఖాళీ స్థలం, దక్షిణం దౌల్తాబాద్ రోడ్డు గల దానిని తనఖీగా పెట్టి రుణ సహాయం తీసుకుంటున్నాడు మరియు ఇట్టి ఆస్తియొక్క లింక్ దస్తావేజుల నంబర్ 2178/2010, SRO రామాయంపేట్ గలవి పోయినవి కావున ఇట్టి ఆస్తి విషయంలో గాని దస్తావేజుల విషయంలోగాని, ఎవరికైనా ఏమైనా అభ్యర్థనలు మరియు క్లెయిమ్‌లు ఉన్నచో తగు ఆధారాలతో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజుల లోపు నా కార్యాలయంలో వ్రాతపూర్వకముగా సంప్రదించగలరు. లేనిచో తదుపరి ఎలాంటి క్లెయిమ్‌లు చెల్లనేరవు. నా యొక్క క్లయింట్ తదుపరి బ్యాంక్/ ఫైనాన్స్ పైన పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టుకుని తదుపరి చర్యలు తీసుకొనును.

Sd/-
GURRAM SRIDHAR (TS/2461/2003)
Advocate
Flat No-001, Jagnidhi Building
Margadharshini Colony, Secunderabad
500003, Ph: 9676209696

నర్సాపూర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్‌రూరల్: పట్టణంలో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి ప్రధానమంత్రి ఆవాస్ యోజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక నుంచి ఈశ్వర్ సింగ్ రాథోడ్ వచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, మురళీయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేశ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, రఘువీర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పాపగారి రమేశ్‌గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాపగారి రమేశ్ గౌడ్, కౌన్సిలర్ గోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్, ఎరుకల యాదగిరి, వెల్మకన్న సర్పంచ్ రాజేందర్, సతీశ్‌తో పాటు వివిధ మండలాల బీజేపీ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

రామాయంపేట(మెదక్): మండలంలోని కాట్రియాల గ్రామానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో ఆదివారం రామాయంపేటలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

హైదరాబాద్‌కు తరలిన ముదిరాజులు



రామాయంపేట నుంచి హైదరాబాద్ తరలిన ముదిరాజ్‌లు

రామాయంపేట(మెదక్): మండలానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం చలో హైదరాబాద్ ఆందోళనకు తరలివెళ్లారు.

మనోహరాబాద్(తూప్రాన్): హైదరాబాద్‌లో ముదిరాజ్‌లు చేపట్టిన బహిరంగ సభకు మండలం నుంచి తరలివెళ్లిన వారిలో నాయకులు చంద్రశేఖర్, రంగాయపల్లి సర్పంచ్ నాగభూషణం, మండల ముదిరాజ్ అధ్యక్షుడు నరేశ్, కాళ్ళకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్, బాలకృష్ణ, దండుపల్లి నుంచి భిక్షపతి, చింతల ఆనంద్ ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నుంచి హైదరాబాద్ సభకు తరలి వెళ్లిన వారిలో పోచయ్య, సత్తయ్య, బాబు, పంజా బాబు, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం నుంచి హైదరాబాద్ సభకు తరలి వెళ్లిన వారిలో మండల నాయకుడు సంతోశ్ కుమార్, మల్లేశం, సదాశివుడు తదితరులు ఉన్నారు.

స్పోర్ట్స్‌కిట్, బతుకమ్మ చీరల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని దేవులపల్లిలో గ్రామస్తులకు ప్రభుత్వం పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్, బతుకమ్మ చీరలను సర్పంచ్ ప్రమీళ, ఎంపీటీసీ జ్యోతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్, సత్తయ్య, రాజు, యాదుల్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

సంక్షిప్త వార్తలు

◆ **నేడు మనఊరు – మనబడి ప్రారంభం**

శివ్వంపేట(నర్సాపూర్): మనఊరు – మనబడి ద్వారా అభివృద్ధి చేసిన పాఠశాలలను సోమవారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభిస్తారని ఎంఈఓ బుచ్చానాయక్ తెలిపారు.

టోల్‌ప్లాజా వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు



తూప్రాన్: రెండు, మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో పోలీసు శాఖ ముందస్తుగా పట్టణ సమీపంలోని టోల్ ప్లాజా వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేసింది.

◆ **విద్యార్థి అంత్యక్రియల్లో ఎమ్మెల్యే**

హవేళిఘనాపూర్(మెదక్): మండలంలోని ర్యాలమడుగు గ్రామానికి చెందిన కావ్య దుర్గారెడ్డి రెండో కుమారుడు భరత్‌రెడ్డి(18) శనివారం రాత్రి ఎంఎన్ఆర్ కళాశాల హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీవైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

◆ **ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన**

పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. పాపన్నపేటకు చెందిన వంజరి ఉదయ్‌కుమార్ చొరవతో హైదరాబాద్ కొంపల్లికి చెందిన సురక్ష ఆస్పత్రి వారు ప్రాథమిక పాఠశాల ఆవరణలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ పూజ, మేనేజర్ అగ్నిస్, ప్రభాకర్, జోత్స్న, అనిల్, శిరీష, స్వాతి పాల్గొన్నారు.

◆ **మహిళలకు చేయూత**

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ఐకేపీలో భాగంగా గ్రామ సంఘాల తరఫున రూ. 3 లక్షలతో మూడు వ్యాపార సముదాయాలను సర్పంచ్ మహిపాల్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, వార్డు సభ్యులు, మహిళా సమైఖ్య సంఘం సభ్యులు, మహిళా సమైఖ్య అధ్యక్షురాలు స్వప్న, సీసీ కృష్ణవేణి సంఘాల లీడర్లు, వీఓఏలు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్ళకల్ బంగారమ్మ దేవాలయం వద్ద అయ్యప్ప మాలధారులను ఆదివారం పుష్పాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్, ఉప సర్పంచ్ రాజుయాదవ్, రవికుమార్, కాశీదాస్, గురుస్వామి ప్రభాకర్‌గౌడ్, గోపాల్ తదితరులున్నారు.

◆ **ఆశా వర్కర్ల వంటా వార్పు**



చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్ల దీక్షలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు దీక్షలు నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల ఆశావర్కర్లు సమ్మెలో భాగంగా వంటా వార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు మాట్లాడారు. ఆశావర్కర్ల శ్యామల, వసంత, నీరజ, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

◆ **స్వచ్ఛతే లక్ష్యం**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారంలో నేచర్ ఐకాన్ యువత ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛాభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 285వ వారంలో భాగంగా హరితవనం, బుద్ధవనంలో పరిసరాలను శుభ్రం చేశారు.

